జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
సోమవారం, జనవరి 12, 2026 | పేజీలు: 7







## మహబూబ్‌నగర్ పట్టణానికి
# స్వర్ణయుగం ప్రారంభం

-రూ.2000 కోట్ల అభివృద్ధి పనులతో ఆధునిక నగరంగా తీర్చిదిద్దుతున్నాం
-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్‌నగర్,( ప్రజాజ్యోతి బ్యూరో)** మహబూబ్‌నగర్ పట్టణానికి స్వర్ణయుగానికి నాంది పడిందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ అధ్యక్షతన డీసీసీ కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆశావహులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ చేరుతున్నాయని, అందుకే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన ఫలితాలు వచ్చాయని తెలిపారు. గత రెండేళ్లలో మహబూబ్‌నగర్ పట్టణంలో రూ. 2000 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. గత పదేళ్లలో మున్సిపల్ కార్పొరేషన్‌గా మార్చే అవకాశం ఉన్నప్పటికీ, కొందరి అధికార దాహం కారణంగా పట్టణ అభివృద్ధి నిర్లక్ష్యం చేయబడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన

- మిగతా 2లో..

# నేడు కేటీఆర్ పర్యటన

-మహబూబ్‌నగర్ రాజకీయాల్లో కొత్త ఉత్సాహం
- బీఆర్ఎస్ సభకు భారీ స్పందనకై కార్యకర్తలు సమాయత్తం కావాలి
-మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి

2లో



## కార్పొరేషన్ ఎన్నికల్లో సమష్టిగా
# పోరాడాలి

- ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి
-డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్
- 50కి పైగా డివిజన్లలో గెలుపు ఖాయం
-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

2లో




## పెబ్బేరు మండలాన్ని ఆదర్శ మండలంగా
# తీర్చిదిద్దుకుందాం..

- పెబ్బేరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 63 కోట్ల ఖర్చు చేశాం
- 20 లక్షలతో పెబ్బేర్ మున్సిపాలిటీలో ఆధునిక వీధిదీపాల ఏర్పాటు
- పెబ్బేరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలి
- కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు ఐక్యంగా పనిచేయాలి
- నగర బాట కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (ప్రజా జ్యోతి):**

రానున్న మూడు సంవత్సరాల కాలంలో పెబ్బేరు మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో పెబ్బేరు మండల అభివృద్ధికై ఇప్పటికే 63 కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేశామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలో ఆదివారం చేపట్టిన నగరబాట కార్యక్రమంలో భాగంగా ఒకటవ రెండవ వార్డులలో ఆయన పర్యటించారు. వార్డు ప్రజలతో మమేకమై కలిసి తిరుగుతూ వార్డులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో గత పాలకులు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదన్నారు.

- మిగతా 2లో..

# మహబూబ్‌నగర్ పట్టణానికి స్వర్ణయుగం ప్రారంభం

వెంటనే ముఖ్యమంత్రిని ఒప్పించి మహబూబ్‌నగర్‌ను మున్సిపల్ కార్పొరేషన్‌గా మంజూరు చేయించుకున్నామని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదం, ప్రభుత్వ దృఢ సంకల్పంతో పట్టణానికి స్వర్ణయుగం ప్రారంభమైందని అన్నారు.అభివృద్ధి పనుల వివరాలను వివరిస్తూ రూ.100 కోట్లతో పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధి, రూ.603 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ.20 కోట్లతో ఎంవీఎస్ డిగ్రీ కళాశాల, రూ.220 కోట్లతో శాశ్వత తాగునీటి పరిష్కారం, రూ.400 కోట్లతో ఐఐఐటీ కళాశాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అలాగే రూ.100 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, రూ.17 కోట్లతో ఫూలే, అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, రూ.40 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, హాస్టళ్ల అభివృద్ధి, రూ.200 కోట్లతో సమీకృత పాఠశాలలు, రూ.300 కోట్లతో బైపాస్ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించుకున్నామని చెప్పారు. మైనారిటీల భవనాల నిర్మాణానికి రూ.45 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ అభివృద్ధి పనులన్నీ ప్రజల దీర్ఘకాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేపట్టినవని, విద్య, మౌలిక సదుపాయాలు, నీరు, రహదారుల రంగాల్లో మహబూబ్‌నగర్‌ను ఆధునిక నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 50 డివిజన్లకు మించిన స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తూ, టికెట్ ఎవరికిచ్చినా అందరూ ఐక్యంగా అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంపూర్ణ ఆశీర్వాదంతో అభివృద్ధి ప్రయాణం ఎప్పటికీ ఆగదని స్పష్టం చేశారు.అనంతరం వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సత్తూరు



చంద్రకుమార్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పీ. వెంకటేష్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, చలువగాలి రాఘవేందర్, మారేపల్లి సురేందర్ రెడ్డి, సీజే బెనహర్, బురుజు సుధాకర్ రెడ్డి, అలీం, శాంతన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ గోనెల శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, ఐఎన్‌టీయూసీ రాములు యాదవ్, మైత్రి యాదయ్య, తఖి, జహీర్, అక్బర్, ఫైసల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెబ్బేరు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుకుందాం..



పెబ్బేరు పట్టణంలోని అతిపెద్ద సొంత స్థలాన్ని మాత్రం కాల్ చేసేందుకు ప్రయత్నించారని వారు ఎన్ని ప్రయత్నాలు చేసినా సంతస్థలం తప్పకుండా మనం కైవసం చేసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల పంపిణీ సన్న బియ్యం పంపిణీ ఇందిరమ్మ ఇండ్లు ఇలాంటి అనేక పథకాలు చేపట్టిందని దీంతో నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించామని పెబ్బేరు పట్టణంలో వైద్య శిబిపాయలు సైతం నేటి నుంచి మెరుగుపడతాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి మాత ఆలయాన్ని సందర్శించిన ఆయన తన ప్రత్యేక నిధులనుంచి తన సొంత నిధుల నుంచి ఆలయాన్ని పూర్తిస్థాయిల అభివృద్ధి చేసేందుకు సహకరిస్తానని యాదవ సోదరులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు, గంధం రాజశేఖర్, దయాకర్ రెడ్డి, సత్యం, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, యుగంధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, భాను ప్రకాష్ రెడ్డి, వనపర్తి పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో సమష్టిగా

# పోరాడాలి

మహబూబ్‌నగర్, జనవరి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేయర్‌ను గెలిపించే దిశగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ముడా చైర్మన్, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి జెండాలు మోసిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. టికెట్ల ఎంపిక కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. టికెట్ కోసం పలువురు ఆశిస్తారని, అయితే ఒక్కరికే అవకాశం దక్కుతుందని పేర్కొంటూ, టికెట్ రాకపోయినా నిరాశ చెందకుండా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలని కోరారు. ఎక్కువ సంఖ్యలో కార్పొరేటర్ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ప్రతి డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను సేకరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరించి పార్టీపై విశ్వాసాన్ని మరింత బలపరచాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

50 డివిజన్లకు పైగా గెలుపు సాధిస్తాం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ఈ సమావేశంలో పాల్గొన్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో 50 డివిజన్లకు మించిన స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాట ఇచ్చామని తెలిపారు. టికెట్ ఎవరికి ఇచ్చినా నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా ఉండి అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ పట్టణంలో అభివృద్ధి స్వర్ణయుగానికి నాంది పడిందని పేర్కొన్న ఆయన, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో అమలవుతున్న పథకాలు పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ చేరుతున్నాయని అన్నారు. అందుకే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన ఫలితాలు వచ్చాయని తెలిపారు. గత రెండేళ్లలో పట్టణంలో రూ.2 వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టామని, సీఎంను ఒప్పించి మహబూబ్‌నగర్‌కు మున్సిపల్ కార్పొరేషన్ హోదా మంజూరు చేయించుకున్నామని చెప్పారు. సమావేశం అనంతరం నగరంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సమావేశంలో టీజీఎంఎఫ్సీ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, జహీర్ అక్తర్, వినోద్ కుమార్, ఎన్.పీ. వెంకటేష్, మారెపల్లి సురేందర్ రెడ్డి, వసంత, సీజే బెనహర్, మధుసూదన్ రెడ్డి, రాఘవేంద్ర రాజు, బురుజు సుధాకర్ రెడ్డి, అజ్మత్ అలీ, షబ్బీర్, గోనెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేటీఆర్ పర్యటన

మహబూబ్‌నగర్, జనవరి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఈ నెల 12న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి రానున్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పర్యటనతో జిల్లా రాజకీయాల్లో కొత్త ఉత్సాహం నెలకొంటుందని మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి అన్నారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మా రెడ్డి కలిసి సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ, "కేటీఆర్ పర్యటన మహబూబ్‌నగర్‌కు చారిత్రక ఘట్టం కానుంది. ఉదయం ఏనుగొండ నుంచి ఎంబీసీ గ్రౌండ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నాం. అనంతరం మైదానంలో జరిగే బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను సన్మానించనున్నారు. ఇది ప్రజాప్రతినిధులకు గౌరవాన్ని పెంచే కార్యక్రమం" అని తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు జరిగిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేసే సభగా ఇది నిలవనుందని ఆయన అన్నారు. "మహబూబ్‌నగర్ ప్రజలు ఎప్పుడూ బీఆర్ఎస్‌కు అండగా నిలిచారు. ఈ సభ ద్వారా ఆ ఐక్యత, బలాన్ని మరోసారి చాటాల్సిన అవసరం ఉంది. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలి" అని లక్ష్మా రెడ్డి పిలుపునిచ్చారు. సభా ఏర్పాట్లు, ర్యాలీ మార్గం, భద్రతా ఏర్పాట్లపై నాయకులతో సమీక్ష నిర్వహించిన లక్ష్మా రెడ్డి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య, గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పితృ దేవతల స్మరణ చేస్తూ తర్పణాలు వదలడం వల్ల

# పితృ దోషాల నుండి విముక్తి

**గంగా నది వంటి పవిత్ర నదులలో స్నానం చేయడం సాధ్య పడనప్పుడు ఇంట్లోనే స్నానం చేసే నీటిలో కొద్దిగా గంగాజలం కలుపుకొని స్నానం చేసినా ఫలితం దక్కుతుంది**

**కొల్లాపూర్ జనవరి 11 ప్రజా జ్యోతి**

హిందూ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైన రోజులలో ఒకటిగా భావించే మౌని అమావాస్య మాఘ మాసంలో వస్తుంది. ఈ రోజున మౌనంగా ఉంటూ చేసే ధ్యానం మనిషిని అంతర్గతంగా శక్తివంతుడిని చేస్తుందని పెద్దలు చెబుతుంటారు 2026లో ఈ విశిష్ట పర్వదినం ఎప్పుడు వస్తోంది ఆ రోజున పాటించాల్సిన నియమాలు దానధర్మాల వల్ల కలిగే ఫలితాల గురించి ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాంమాటల కంటే మౌనం శక్తివంతమైనదని నిరూపించే రోజే మౌని అమావాస్య గంగానది తీరాన లక్షలాది మంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించే ఈ రోజుకు పితృ దేవతల ఆశీస్సులను పొందే శక్తి కూడా ఉంది జనవరి 2026లో రాబోతున్న ఈ అమావాస్య తిథివిశేషాలను,పుణ్యకాలం ముహూర్తాలను ఇక్కడ అందిస్తున్నాం.మౌని అమావాస్య శుభ ముహూర్తం తేదీ2026 సంవత్సరంలో మాఘ మాసపు అమావాస్య లేదా మౌని అమావాస్య జనవరి 18 ఆదివారం నాడు వస్తోంది అమావాస్య తిథి జనవరి 18వతేదీ.తెల్లవారుజామున 12:03 గంటలకే ప్రారంభమై జనవరి 19వ తేదీ తెల్లవారుజామున 01:21 గంటల వరకు ఉంటుంది ఉదయ తిథి ప్రాముఖ్యత దృష్ట్యా జనవరి 18వ తేదీనే భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి దానధర్మాలు నిర్వహించుకోవాలి. ముఖ్యంగా బ్రహ్మ ముహూర్తంలో అంటే ఉదయం 05:27 నుండి 06:21 గంటల మధ్య స్నానం చేయడం అత్యంత శ్రేష్ఠమని శాస్త్రాలు చెబుతున్నాయి.మౌనం వెనుక ఉన్న మహత్తర శక్తి

ఈ అమావాస్య రోజున మౌన వ్రతం పాటించడం వెనుక ఒక గొప్ప అర్థం ఉంది మన పురాణాల ప్రకారం ఈ రోజే మానవజాతికి మూలపురుషుడైన మనువు జన్మించారు అందుకే దీనిని మౌని అమావాస్య అని పిలుస్తారు. రోజంతా మాటలు ఆపి మౌనంగా ఉండటం వల్ల మనస్సులోని అలజడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుంది మాటల ద్వారా వెచ్చించే శక్తిని ఆదా చేసి దానిని దైవ చింతనలోఉపయోగించడం వల్ల అద్భుతమైన మానసిక ప్రశాంతత లభిస్తుంది ఒకవేళ రోజంతా మౌనంగా ఉండటంవీలుకాకపోయినాస్నానం పూజ చేసే సమయంలోనైనా మౌనం పాటించడం శుభప్రదం



దానధర్మాలు పితృ తర్పణాల విశిష్టత

మౌని అమావాస్య నాడు చేసే దానాలకు ఇతర రోజుల కంటే వేల రెట్లు ఎక్కువ ఫలితం ఉంటుందని నమ్ముతారు. ఈ రోజున నువ్వులు వస్త్రాలు దుప్పట్లు లేదా అన్నదానం చేయడం వల్ల జాతకంలోని దోషాలు తొలగిపోతాయి ముఖ్యంగా పితృ దేవతల స్మరణ చేస్తూ తర్పణాలు వదలడం వల్ల పితృ దోషాల నుండి విముక్తి లభిస్తుంది గంగా నది వంటి పవిత్ర నదులలో స్నానం చేయడం సాధ్యపడనప్పుడు ఇంట్లోనే స్నానం చేసే నీటిలో కొద్దిగా గంగాజలం కలుపుకుని స్నానం చేసినా అంతే ఫలితం దక్కుతుంది.

## చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ సర్పంచులకు ఘన సన్మానం





**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి11:**
నారాయణపేట జిల్లా,మద్దూరు మండల కేంద్రంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు,గ్రామ పెద్దలు,యువత పెద్ద సంఖ్యలో హాజరై సర్పంచులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ సర్పంచ్ లు మాట్లాడుతూ,భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఎస్సీ, ఎస్టీ మరియు బలహీన వర్గాలకు రిజర్వేషన్ వంటి అవకాశాలు లభించాయని తెలిపారు.ఈ అవకాశాల ద్వారానే నేడు ఎస్సీ,ఎస్టీ వర్గాల వారు ప్రజాప్రతినిధులుగా ఎదిగి,సర్పంచులుగా ఎన్నిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు.సర్పంచులు గ్రామ పాలనలో కీలక పాత్ర పోషిస్తూ,ప్రజల సమస్యలను గుర్తించి,అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.గ్రామాల్లో మౌలిక వసతులు,పారిశుద్ధ్యం,తాగునీరు,విద్య,సంక్షేమ పథకాల అమలులో సర్పంచుల పాత్ర మరింత బలోపేతం కావాలని తెలిపారు.సర్పంచులు మాట్లాడుతూ,తమపై చూపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని,ప్రజలకు న్యాయం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన చేయూత స్వచ్ఛంద సంస్థను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పి.ఈశ్వరమ్మ,ఉపాధ్యక్షులు ఎం.ప్రవీణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి మాధవ్,జిల్లా ఉపాధ్యక్షులు సోఫీ,కోరేవాణి అనిత,మద్దూరు మండల ఎస్సీ ఎస్టీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంస్కృతిని కాపాడుకుందాం...సిపిఐ

**సదాశివపేట జనవరి 11 ప్రజాజ్యోతి:-**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సదాశివపేట సిపిఐ పట్టణ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించడం అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన పురం రమాదేవి కటకం సప్న చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తాజద్దీన్ మాట్లాడుతు దేశంలో నేడు యువత మన భరత్ దేశ సంస్కృతిని మర్చిపోయి ప్రపంచీకరణ లో భాగంగా పాశ్చాత్తా సంస్కృతి కీ అలవాటు పడి తల్లిదండ్రుల మాటలు వినకుండా చెడు వ్యాసనాలకు అలవాటు పడి తెలిసి తెలియని వయసులో నేరాలు చేస్తూ వారి జీవనాలను నరకం చేసుకుంటా ఉన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుండి సంస్కృతి మరియు యువతను కాపాడేందుకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తన వంతు కృషి చేస్తుంది అలాగే ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు కళా ప్రదర్శనలు సెమినార్లను ఏర్పాటు చేసి యువతను కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి.షఫీ అహ్మద్, సత్యమ్మ అను సుజా గంగమ్మ,సాధకాలి



యాకూబ్,పూలమ్మ,వినోద మంజుల,రజిని,లక్ష్మి,బిపాషా, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ అనుకూల జాతీయ విత్తన బిల్లును రద్దు చేయాలి

**ఎం శ్రీనివాసులు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి**
**వికసిక్ భారత్ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి**
**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష**
**కార్యదర్శి లు చింతల ఆంజనేయులు పి నరసింహ**
**నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి**
**బి శివ వర్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు**

**కొల్లాపూర్ జనవరి 11 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మండల కేంద్రంలో కార్మిక కర్షక పోరుయాత్ర జీపు కొల్లాపూర్ చేరుకున్న సందర్భంగా.గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్ర నాయకులు చట్టాలను చేసింది ఒక వైపున ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితులు ఇచ్చింది చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు కొత్తపెడతా ఉన్నది అత్యంత ప్రమాదకరమైనటువంటి నాలుగు లేబర్ కార్డులను అమలు విద్యుత్తు సవరణ చట్టం విత్తన బిల్లు చట్టం భీమా రంగంలోకి 100% విదేశీ పెట్టబడులకు అనుమతి అనురంగంలోకి ప్రవేటి కంపెనీలకు అనుమతులను ఇస్తూ అనుచట్టం చేసింది వీటికి వ్యతిరేకంగా సిఐటియు తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా జరిగే ఆందోళన పోరాటాల్లో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారి సందర్భంగా కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి బాలపిరు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కార్యదర్శిలు చింతల ఆంజనేయులు నరసింహ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి శివవర్మ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం నాయకులు సంజీవ్ సాయికుమార్ శివశంకర్ బాలకృష్ణ రాజేష్ కాశీం రమేష్ తదితరులు పాల్గొన్నారు




## ఖాజీపూర్ గ్రామంలో కేపీఎల్-2 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్





**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి11:**
నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో కేపీఎల్ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ యం.సాయప్ప ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొని శారీరకంగా,మానసికంగా బలంగా ఎదగాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని,గ్రామీణ యువత ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భీమమ్మ,వీరారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సి.చంద్రప్ప,లాలప్ప,క్రికెట్ మేనేజ్మెంట్ సభ్యులు సి.కృష్ణ,యండి.ఖాజా,కే.బాలు,యం.ప్రభాకర్,బి.లాలు గ్రామ పెద్దలు,యువకులు,క్రీడాకారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దాపూర్ లో పి.పి.ఎల్ -3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**వెల్దండ (ప్రజా జ్యోతి ) జనవరి 11:**
వెల్దండ మండలం పెద్దాపూర్ లో పి పి ఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఉప సర్పంచ్ చెన్నోజు ప్రసాద్ చారి టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, స్నేహపూర్వకంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రీడాకారులు క్రీడల్లో పాల్గొని మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఎదగాలని అభిప్రాయపడ్డారు. క్రీడలు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయని, క్రీడలతో పోటీతత్వం బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చక్రవర్తి గౌడ్, వార్డ్ సభ్యులు నిరంజన్, తిరుపతి, మమత అనిల్, యువజన సంఘం నాయకులు దుగ్గాపురం యాదయ్య, పోలె రాజేష్, పోలె నరసింహ, ఆర్గనైజర్ ప్రశాంత్, వినయ్, షకీల్, కుమార్, అరుణ్, లోకేష్, మహేష్ గౌతమ్, శ్రీశైలం శివకుమార్, కిరణ్, ప్రకాష్, పవన్, క్రీడాకారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు

## వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండల వెంకటస్వామి



**కొల్లాపూర్ జనవరి 11 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండలం పరిధిలో ఉన్న వడ్డెర సంఘం భవన ఆవరణలో ఉన్న వడ్డెర ఓబన్న విగ్రహానికి వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండల వెంకటస్వామి పూలమాలలు వేసి వడ్డెర ఓబన్న.219వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, సంచార జాతుల సైన్యాన్ని నడిపించి అడవుల్లో చెంచులతో బోయలను వేల మంది సైన్యంతో అడవుల్లో కాపు కాసి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని నీలమట్టం చేసిన వడ్డెర ఓబన్న.

కర్నూలు జిల్లా రేనాటి గ్రామంలో జన్మించాడు.తొలుత స్వతంత్ర సమరయోధుడు

వడ్డెఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వ్యక్తిగత సైనికునిగా ఉండి బ్రిటీషు వారిపై జరిపిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చెప్పారు అలాంటి మహనీయుని చరిత్ర పుస్తకరూపంలో రావడం ఎంతో హర్షణీయమని చెప్పారు ఓబన్న వంశీయుడు బాల నరసింహుడు తమ వంశానికి చెందిన ఓబన్న పోరాట చరిత్రను రచయిత ఆయన ఆశయాలూ ఎప్పటికీ నిలిచిపోయావని కొనియాడారు.ఓబన్నలాంటి పోరాట యోధుల చరిత్ర వెలికితీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు చరిత్రలో జరిగిన వాస్తవాలను యథవిధిగా అజీజ్ రాసి తన ప్రతిభను చాటుకున్నారు ఆయన లాంటి స్వాంతంత్ర్య సమరయోధుల చరిత్ర భావితరాలకు అందించాలని చెప్పారు.ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాట యోధుడు వడ్డె ఓబన్న చరిత్ర ఎంతో ఆసక్తి కలిగించిందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్లె నాగరాజు వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వడ్డే ఓబన్న 219 జయంతి వేడుకలు**
**ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ నేతలు**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యాధ్యక్షుడు రేనాటి ప్రాంతంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు వడ్డే ఓబన్న 219 జయంతి సందర్భంగా పెంట్లవెల్లి మండలం కేంద్రంలోని ఒడ్డె ఓబన్న విగ్రహానికి పూలమాలలు సమర్పించిన బిఆర్ఎస్ పార్టీ నేతలు సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవురాజు మాట్లాడుతూ.కర్నూలు జిల్లా రేనాటిలో జన్మించిన ఓబన్న వడ్డెర కులానికి చెందినవారు సంచార జాతుల సైన్యాన్ని నడిపించి నల్లమల అడవుల్లో బ్రిటిష్ సైన్యంని ఎదుర్కొన వీరుడు అని కొనియాడారు.నాయకత్వం వ్యూహాలు భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు చెంచులతో కూడిన వేలాది మంది సైన్యాన్ని నల్లమల అడవుల్లో సమర్థవంతంగా నడిపించి బ్రిటిష్ సైన్యాన్ని ఎదుర్కొని వారిని పదే పదే ఓడించారు.ఒడ్డె ఓబన్న సుమారు 39 ఏళ్ల వయసులో జగన్నాథకొండ వద్ద బ్రిటిష్ వారి చేతిలో వీరమరణం పొందారన్నారు.కార్యక్రమంలో 13 వార్డు మెంబెర్ కొత్తపేట కురుమూర్తి, 10వార్డు మెంబెర్ ఖలీల్, 6వార్డు బత్తిని రాజు, 5వార్డు మెంబెర్ తుపాకుల సురేష్, బీజేపీ నాయకులు ద్యారంగుల విష్ణు, అలకుంట రాజు తదితరులు పాలుగోన్నారు.



# సంతలో చిరు వ్యాపారులతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే





**కొల్లాపూర్ జనవరి 11 ప్రజా జ్యోతి**

మునిసిపల్ పట్టణంలో ఆదివారం రోజు సంతలో చిరు వ్యాపారాలను ఎలా ఉన్నారు అని మార్కెట్లో ఉన్న ప్రజలను అందరిని పలకరిస్తూ వ్యాపారాలు జీవన ఉపాధి ఎలా కొనసాగుతున్నా యని వ్యాపారులతో అడిగి తెలుసుకున్నా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. మునిసిపల్ ఎన్నికలు రాబోతున్న సందర్భంగా 4.1.5, వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే నేను మునిసిపల్ పట్టణ అభివృద్ధిని మాకు తోచినంత అభివృద్ధి చేశాను ఎందుకంటే నేను ఎమ్మెల్యేగా ఉన్న టైంలో రెండున్నర సంవత్సరాలు కరోనా ఉన్నందువలన అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోయాను. మిగతా రెండున్నర సంవత్సరాలలో కొల్లాపూర్ డివిజన్ కేంద్రంగా ఉండాలని నా సహాయ శక్తులతో పోరాడి కొల్లాపూర్ డివిజన్ చేయించాను పట్టణంలో రోడ్లు డ్రైనేజీలు రోడ్లో మధ్యలో డివైడేటర్లలో చెట్ల మొక్కలు పెట్టి పచ్చదనం పరిశుభ్రతగా కొల్లాపూర్ ప్రాంతాన్ని తోచినంతగా అభివృద్ధి చేశానని మాట్లాడారు.

# ఎన్మనబెట్ల గ్రామ సర్పంచ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గ్రామ ప్రజలు

**కొల్లాపూర్ జనవరి 11 ప్రజా జ్యోతి**




గ్రామ అభివృద్దే ధ్యేయంగా ప్రజాసేవనే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తూ గ్రామ పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రత డ్రైనేజీలు సిసి రోడ్లు ఇరువైపులా ముళ్ళ కంపచెట్లు.మరియుఎన్మనబెట్ల గ్రామమును రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆదర్శ గ్రామంగా తీసుకురావాలని కోరుకుంటున్న గ్రామ ప్రజలు.గ్రామ అభివృద్ధి చేయడానికి గ్రామ యువకులు మీ వెంట ఉండి నిరంతరం గ్రామ అభివృద్ధికిని బలోపేతం చేయడానికి ముందుకు వచ్చిన యువకులకు అనంతరం మీరు గ్రామ అభివృద్ధి తరపున అనేక విజయాలను సాధించాలి మీ సేవలు గ్రామానికి మరిన్ని మంచి రోజులు తీసుకురావాలని కోరుకుంటూ.జన్మదిన శుభాకాంక్షలను తెలుపుకుంటున్న గ్రామ ప్రజలు.

# విఐపి జూపల్లి రామేశ్వరరావుని సన్మానించిన కుడికిల్ల సర్పంచ్



**కొల్లాపూర్ జనవరి 11 ప్రజా జ్యోతి**



కొల్లాపూర్ మండల్ కుడికిల్ల గ్రామంలోని పాఠశాలకు వచ్చిన మై హోమ్ ఇండస్ట్రీస్ డాక్టర్ జూపల్లి రామేశ్వరావుని శాలువాతో సన్మానించిన కుడికిల్ల గ్రామ సర్పంచ్ జూపల్లి రఘుపతి రావు.అలాగే కుడికిళ్ల గ్రామ సర్పంచిగా గెలుపొందిన జూపల్లి రఘుపతిరావుకు శుభాకాంక్షలు తెలిపిన విఐపి జూపల్లి రామేశ్వరరావు. మాట్లాడుతూ.మై హోమ్ ఇండస్ట్రీస్ జూపల్లి రామేశ్వరరావు గ్రామాల్లోని పాఠశాలకు సంబంధించిన పలు విషయాలపై గ్రామ సర్పంచ్ జూపల్లి రఘుపతిరావుతో అలాగే స్కూల్ హెచ్ఎంలతో గ్రామ పెద్దలు తో చర్చించారు, దేశంలోనే నెంబర్ వన్ గ్రామ పాఠశాలగా తీర్చిదిద్దడానికి నా సహకారం ఉంటదని మై హోమ్ ఇండస్ట్రీస్ డాక్టర్ జూపల్లి రామేశ్వర రావు తెలియజేశారు పాఠశాలకు సంబంధించి మౌలిక వసతులను కుడికిల సర్పంచ్ చోరువుతో మరియు మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఏర్పాటు చేసుకుందాం అలాగే మనందరం కలిసి మన గ్రామ పాఠశాలను భారతదేశంలోనే నెంబర్ వన్ చేసుకుందాం అని మాట్లాడారు. అనంతరం గ్రామ డెవలప్మెంట్ కు అందరం కలిసికట్టుగా పార్టీల విభేదాలు లేకుండా ముందుకొచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా డెవలప్ చేసుకోవాలని వారు తెలియజేశారు.కార్యక్రమంలో డాక్టర్ రామేశ్వరావు గారి బ్రదర్ జూపల్లి జగన్నాథం రావు. డాక్టర్ రామేశ్వరరావు వ్యక్తిగత కార్యదర్శి వెంకట్రావు. మాజీ సర్పంచ్.జూపల్లి శ్రీనివాసరావు ప్రైమరీ స్కూల్ హెచ్ఎం చెన్నయ్య. హై స్కూల్ హెచ్ఎం మల్లికార్జున గ్రామ ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తూంకుంట చిన్నయ్యకి ఘన నివాళి

**కొల్లాపూర్ జనవరి 11 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలం బొయలపల్లి గ్రామానికి చెందిన తూంకుంట ఈశ్వరయ్య తండ్రి తూంకుంట చిన్నయ్య అకాలమరణం విషయం తెలియగానే ఆదివారం రోజు వారి నివాసానికి వెళ్ళిపార్థివదేహానికిపూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతితెలియజేసిన పగిడాల రూలర్ డెవలప్మెంట్.ప్రజా వైద్యులు డాక్టర్.పగిడాలశ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.వారితో పాటుగ ాపొట్టినేని గోపాలకృష్ణనాయుడు,ఉడతరామస్వామి యాదవ్,బెమిని కురుమయ్య,కృష్ణయ్య గౌడ్,గ్రామసర్పంచ్ కృష్ణ,శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్,వెంకటస్వామి మాజీఎంపిటిసి,కృష్ణయ్య చంద్రశేఖర్ గౌడ్. ఉన్నారు.



# ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి, ఎంపీ

గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 11:మహబూబ్ నగర్ రీజియన్ ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియన్ 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి,ఎంపీ మల్లు రవి గార్లచే క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసి కోఆర్డినేటర్ దారా భాస్కర్,రీజినల్ సెక్రటరీ దారాసుందర్,రీజనల్ కోశాధికారి రామన్న,రీజనల్ సభ్యుడు బి.కిష్టన్న,గద్వాల డిపో అధ్యక్షుడు సురేష్,డిపో సెక్రటరీ డి.ప్రభాకర్ పాల్గొనడం జరిగింది.



# చీకటికి చెక్ - భద్రతకు వెలుగు

### సర్పంచ్ మీసాల పార్వతమ్మ

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**
మండల కేంద్రంలో ప్రజలు రాత్రి వేళలో ఎదుర్కొంటున్న చీకటి సమస్యకు ముగింపు పలుకుతూ గ్రామ సర్పంచ్ మీసాల పర్వతమ్మ చొరవతో వాడవాడల వీధి దీపాలను ఆదివారం రోజు ఏర్పాటు చేశారు. ప్రధాన వీధుల గురించి కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేయడంలో ప్రజలకు ఎంతో ఊరట లభించింది ఈ కార్యక్రమం ప్రారంభించిన అనంతరం సర్పంచ్ మీసాల పర్వతమ్మ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే మా లక్ష్యం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ప్రజల భద్రత సౌకర్యం మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తాం అని స్పష్టం చేశారు. రాత్రి వేళలో మహిళలు వృద్ధులు, విద్యార్థులు నిర్భయంగా రాకపోకలు సాగించేందుకు వీధి దీపాలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల గ్రామంలోని పేదవారికి చేరేలా కృషి చేస్తామని పారిశుద్ధ్యం, త్రాగునీరు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, వంటి మౌలిక వసతులు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామని వారు అన్నారు ఇప్పటికే గ్రామాభివృద్ధికి





సంబంధించి వివిధ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు ప్రారంభించామని వారు అన్నారు వీధి దీపాల ఏర్పాట్లతో గ్రామంలో రాత్రి వేళలో ప్రమాదాలు, దొంగతనాలు,తగ్గుతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల భద్రతకు భరోసా కలిగించిన సర్పంచ్ మీసాల పార్వతమ్మకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

# సమసమాజానికి మార్గదర్శి వడ్డే ఓబన్న

**- త్యాగం, సామాజిక న్యాయం కోసం నిలిచిన యోధుడి ఆశయాలు యువతకు ఆదర్శం**

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్‌నగర్, జనవరి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
పోరాటానికి, త్యాగానికి, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు వడ్డే ఓబన్న అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. వడ్డే ఓబన్న 219వ జయంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ నగరంలోని పద్మావతి కాలనీ, గ్రీన్ బెల్ట్‌లో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన వీరుడు వడ్డే ఓబన్న అని అన్నారు. పరాయి పాలనకు ఎదురునిలిచి అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ధీరుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం సాధనే లక్ష్యంగా సాగిన ఆయన ఉద్యమం నేటి తరానికి శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. అన్యాయం, వివక్షకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న సాగించిన పోరాటం ప్రజల్లో చైతన్యం రగిలించి, హక్కుల కోసం నిలబడే ధైర్యాన్ని నూరిపోసిందని అన్నారు. ముఖ్యంగా యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో వడ్డే ఓబన్న జీవిత చరిత్రను



పాఠ్యపుస్తకాల్లో చేర్చాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, సమసమాజ నిర్మాణమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ఎం పి ప్రవీణ్ కుమార్, ప్రశాంత్, రఘు, వడ్డెర సంఘం అధ్యక్షుడు పీట్ల యాదయ్య, ఉపాధ్యక్షుడు పీట్ల ఊషన్న, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.


## విద్యా ప్రమాణాల పెంపుకు దిశానిర్దేశం

**-జెపిఎన్‌సియుకు జేఎన్‌టీయు మాజీ ప్రొఫెసర్ల పర్యటన**

**-విశాల అనుభవం మా కళాశాల భవిష్యత్తుకు మార్గదర్శకం**

**-జెపిఎన్ సి యు చైర్మన్ కె.ఎస్. రవికుమార్**

**మహబూబ్‌నగర్, జనవరి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జేఎన్‌టీయూకు చెందిన పదవీ విరమణ పొందిన ప్రముఖ ప్రొఫెసర్లు జయప్రకాశ్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (జెపిఎన్ సి యు )ను సందర్శించడం మా సంస్థకు ఎంతో గర్వకారణమని కళాశాల చైర్మన్ కె.ఎస్. రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వారి సందర్శనతో కళాశాల అకడమిక్ వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారిందని పేర్కొన్నారు."జేఎన్‌టీయూ మాజీ వైస్ చాన్సలర్ డా. జి. తులసీరాం దాస్, మాజీ రిజిస్ట్రార్ డా. మంజూర్ హుస్సేన్‌తో పాటు డా. ఆస్తానా, డా. వినయ్ బాబు, డా. ప్రభు కుమార్, డా. జి. పోశాల్ వంటి విద్యావేత్తలు మా కళాశాలను సందర్శించడం విద్యా రంగంలో మాకు లభించిన గొప్ప గౌరవం. వారి దశాబ్దాల అనుభవం, అకడమిక్ లోతు, పరిపాలనా నైపుణ్యం జెపిఎన్ సి యు అభివృద్ధికి బలమైన పునాది వేస్తుంది" అని రవికుమార్ తెలిపారు.కళాశాల విద్యా ప్రమాణాల పెంపు, పరిశోధనాభివృద్ధి, పరిశ్రమలతో అనుసంధానం, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై వారు ఇచ్చిన సూచనలు అమూల్యమని ఆయన అన్నారు. "వారి మార్గదర్శకత్వాన్ని కార్యరూపంలో పెట్టి, జెపిఎన్ సి యును నాణ్యమైన సాంకేతిక విద్యకు కేంద్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. భవిష్యత్తులో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా సిద్ధం చేయడానికి ఈ సూచనలు దోహదపడతాయి" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, నిర్వాహకులు పాల్గొని అతిథి ప్రొఫెసర్లకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యా రంగంలో నూతన ఆలోచనలు, నవీన బోధనా విధానాలతో ముందుకు సాగేందుకు ఈ పర్యటన ప్రేరణగా నిలిచిందని కళాశాల వర్గాలు అభిప్రాయపడ్డాయి.



## నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లకు మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి అభినందనలు



**మహబూబ్‌నగర్, జనవరి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో)**
మిడ్జిల్ మండలం కాంచనపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి సన్మానించారు. అధికార పార్టీని ఎదిరించి ప్రజల మద్దతుతో ఘన విజయం సాధించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డా.సి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నూతన ప్రజాప్రతినిధులు పనిచేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంచనపల్లిని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.


## ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, జనవరి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ప్రజల అవసరాలను గుర్తించి వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగరంలోని టీచర్స్ కాలనీ పార్క్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ 45వ డివిజన్ నాయకులు సల్మాన్ షరీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా కళ్లజోడ్లు అందించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పేదలు, వృద్ధులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు గణనీయమైన మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం శ్లాఘనీయమని అన్నారు.
ఈ శిబిరాన్ని నిర్వహించిన సల్మాన్ షరీఫ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా పలువురికి ఉచితంగా కళ్లజోడ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



# వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధికే ప్రభుత్వ ప్రాధాన్యం

**– లక్ష్మి నగర్‌లో బీసీ మండల్ స్టడీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్‌నగర్, జనవరి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

వెనుకబడిన వర్గాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ నగరంలోని లక్ష్మి నగర్ కాలనీలో యాదవ సంక్షేమ సంఘం భవనాన్ని ముడా నిధులు రూ.10 లక్షలతో అభివృద్ధి చేసి, అదే భవనంలో ఏర్పాటు చేసిన బీసీ మండల్ స్టడీ హాల్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ స్టడీ హాల్ బీసీ విద్యార్థులు, యువతకు చదువుకు అనుకూలమైన ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తుందని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు, వివిధ అవగాహన కార్యక్రమాలకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. పేద విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ముందుకు సాగేందుకు ఇలాంటి సౌకర్యాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు.బీసీ విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. స్టడీ హాల్‌ల ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును మెరుగ్గా తీర్చిదిద్దుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యా కేంద్రాలు, సంక్షేమ సంఘ భవనాల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా, తనవంతుగా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత రెండేళ్లలో ముఖ్యమంత్రి చొరవతో మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి సుమారు రూ.2000 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అందులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు రూ.603 కోట్లు, తాగునీటి శాశ్వత పరిష్కారానికి రూ.220.94 కోట్లు, ఐఐఐటి కళాశాల ఏర్పాటుకు రూ.400 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ప్రతి కాలనీలో మౌలిక వసతులు, కమ్యూనిటీ హాల్లు, సీసీ రోడ్లు, కళాశాల భవనాలు, హాస్టళ్ల అభివృద్ధి వంటి అనేక పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ నెల 17న ముఖ్యమంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని, ఆ కార్యక్రమానికి ప్రజలంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెపల్లి సురేందర్ రెడ్డి, బుద్ధారం సుధాకర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు శాంతన్న యాదవ్, వెంకట నర్సయ్య, అల్లి సాయిలు యాదవ్, రాములు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నాచ శ్రీను, ఇమ్మడి పురుషోత్తం, రమేష్ యాదవ్, తిరుమల వెంకటేష్, గంజి ఆంజనేయులు, తాటికొండ నర్సింహులు, టంకర కృష్ణయ్య యాదవ్, పెద్ద గొల్ల వెంకటేష్ యాదవ్, మల్లేష్ యాదవ్‌తో పాటు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, బీసీ సంఘ నాయకులు, యాదవ సంఘ ప్రతినిధులు, విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బండమీది పల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**– ముడా నిధులతో దేవాలయాల సమీపంలో షెడ్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్‌నగర్, జనవరి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ నగరపాలక సంఘం పరిధిలోని బండమీది పల్లిలో ముడా నిధుల ద్వారా చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పోచమ్మ దేవాలయం సమీపంలో రూ.10 లక్షలతో, ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో రూ.7.75 లక్షలతో నూతనంగా నిర్మించనున్న షెడ్‌ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ షెడ్‌లు దేవాలయాలకు వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండటంతో పాటు పూజా కార్యక్రమాలు, ఉత్సవాల నిర్వహణకు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు పోచమ్మ దేవాలయంలో, అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ శ్రేయస్సు కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నగర అభివృద్ధితో పాటు దేవాలయాల పరిసరాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, గిరి, శ్రీనివాస్ యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత పాలమూరులో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

**– అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**
**– ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్‌నగర్, జనవరి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ నగరంలోని పాత పాలమూరులో ముదిరాజ్ సంక్షేమ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనుల్లో భాగంగా, ముడా నిధులు రూ.10 లక్షలతో నిర్మించనున్న నూతన కమ్యూనిటీ హాల్‌కు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. ముదిరాజ్ సంఘానికి ఈ కమ్యూనిటీ హాల్ ఒక కేంద్రబిందువుగా మారి, వివిధ సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, శుభకార్యాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రాంత అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు సౌకర్యవంతమైన వేదిక అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. అనంతరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్.పీ. వెంకటేష్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ గోనెల శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, డిసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ఏర్పుల నాగరాజు, ఫయాజ్, మైత్రి యాదయ్య, ఎల్లంగారి భరత్ కుమార్, పాతూరి కుమార్, ఏం.కె నర్సింహా, కె. విజయ్ కుమార్, వెంకటేష్ గౌడ్, పీర్ మహ్మద్ సాదిక్, జింక శివన్న, రాము తదితరులు పాల్గొన్నారు.



## రూ.35 లక్షల వ్యయంతో నాణ్యమైన రహదారి నగర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

**– ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్‌నగర్, జనవరి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ నగరంలోని టీడీ గుట్ట ప్రాంతం నుంచి కొత్త చెరువు రోడ్ వరకు ముడా నిధులు రూ.35 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నగర మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల సౌకర్యమే లక్ష్యంగా నాణ్యమైన రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఈ సీసీ రోడ్డు ప్రారంభంతో టీడీ గుట్ట ప్రాంత ప్రజలకు రాకపోకలు మరింత సులభంగా మారతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తీరుతాయని పేర్కొన్నారు.

రోడ్డు ప్రారంభం అనంతరం కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడతామని, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్.పీ. వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మునీర్, ఖాజా పాషా, చిన్న, షేక్ ఉమర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## వడ్డే ఓబన్న జయంతి ఘనంగా నిర్వహణ

**– సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధుడికి ఘన నివాళులు**

**మహబూబ్‌నగర్, జనవరి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు వడ్డే ఓబన్న జయంతిని మహబూబ్‌నగర్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ నగరంలోని పద్మావతి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో "శ్రీ వడ్డే ఓబన్న" విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, వడ్డే ఓబన్న సామాజిక అసమానతలు, వివక్షకు వ్యతిరేకంగా సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అణగారిన వర్గాల్లో చైతన్యం రగిలించి, హక్కుల కోసం నిలబడే ధైర్యాన్ని కలిగించిన యోధుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం సాధనే లక్ష్యంగా వడ్డే ఓబన్న చూపిన మార్గం ఇప్పటికీ ప్రాసంగికమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇందిర, వడ్డెర సంఘం నాయకులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొని వడ్డే ఓబన్న ఆశయాలను గుర్తు చేసుకున్నారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

కార్యక్రమం సందర్భంగా వడ్డే ఓబన్న జీవిత చరిత్ర, ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు.



# పల్లెలను పాడు చేస్తున్న మద్యం

## గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు
## పట్టించుకోని సంబంధిత అధికారులు
## మద్యానికి బలి అవుతున్న పేద కుటుంబాలు

**ప్రజాజ్యోతి,మాగనూర్( జనవరి11)**

మద్యం బెల్ట్ షాపులు పేద కుటుంబాలకు పెనుబారంగా మారింది. వైన్ షాప్ యజమానులు నిబంధనలకు వ్యతిరేకంగా గ్రామ గ్రామానికి మద్యాన్ని జీపులలో తరలించి అంగట్లో సరుకులను అమ్మే విధంగా బెల్ట్ షాపులను లిక్కర్ సరఫరా చేసి ప్రోత్సహిస్తున్న ఘటన మాగనూర్ మండలంలో నెలకొంది. గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంది. బెల్ట్ షాపులను కట్టడి చేయాల్సిన అధికారులు పత్తాలేకుండా పోయారు. దీంతో గ్రామాలలో నిరుపేద కుటుంబాలు చిన్నబిన్నం అవుతున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారుల అండతోనే ఏదేచ్ఛగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలకు మద్యాన్ని సరఫరా



చేస్తున్న వారిపై, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రామ దేవతల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (ప్రజా జ్యోతి):**
వనపర్తి పట్టణం నాగవరం లో ఉన్న కోట మైసమ్మ భూలక్ష్మి మాత ఆలయంలో ఆదివారం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మాజీ కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదంవితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంచిపెట్టారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా దిశా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మాజీ కౌన్సీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కస్టమర్ల నమ్మకంతో ముందుకు సాగుతున్న గ్లోబల్ ఇన్ఫ్రా

## గ్లోబల్ ఇన్ఫ్రా లో పెట్టుబడి మీ భవిష్యత్తు తరాలకు రాబడి
## చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అల్లె జగదీష్

**కల్వకుర్తి, జనవరి 11 (ప్రజా జ్యోతి) :**
రియల్ ఎస్టేట్ లో అడుగుపెట్టి విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని కస్టమర్లు నమ్మకంతో ముందుకు సాగుతున్న గ్లోబల్ ఇన్ఫ్రా సంస్థలో పెట్టుబడి పెడితే అది మీ భవిష్యత్తు తరాలకు రాబడిగా ఉంటుందని గ్లోబల్ ఇన్ఫ్రా చీఫ్ మార్కెటింగ్ డైరెక్టర్ అల్లె జగదీష్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని తిరుపతి హైవేకు అతి సమీపంలో ఉన్న గ్లోబల్ హైవే సిటీ వెంచర్లో గ్లోబల్ ఇన్ఫ్రా సంస్థ రెండో వార్షికోత్సవ సంబరాలను కస్టమర్స్, టీమ్ లీడర్స్, మార్కెటింగ్ సభ్యులతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో ప్రజల మన్ననలను పొందిన రియల్ ఎస్టేట్ సంస్థ మా గ్లోబల్ ఇన్ఫ్రా అన్నారు. పెట్టుబడులకు నమ్మకమైంది. సులువైన రిజిస్ట్రేషన్లతో పాటు సరసమైన ధరలకు అద్భుతమైన ప్లాట్లను అందిస్తూ కేరాఫ్ అడ్రస్ గా నిలించిందన్నారు. రెండు సంవత్సరాల క్రితం స్థాపించబడిన మా సంస్థ సక్సెస్‌కు చిరునామా. రియల్ ఎస్టేట్ రంగంలో అడుగుపెట్టి తక్కువ సమయంలోనే సక్సెస్‌ఫుల్ రియల్ ఎస్టేట్ సంస్థగా పెద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిందన్నారు.మధ్యతరగతి ప్రజలకు సరసమైన ధరలకు ప్లాట్లు అందించాలనే లక్ష్యంతో అడుగుపెట్టిన కొద్ది నెలల్లోనే కస్టమర్ల నమ్మకానికి మారుపేరుగా వరుస వెంచర్లతో దూసుకువెళుతున్న సంస్థ మా గ్లోబల్ ఇన్ఫ్రా. ప్రారంభమైన మొదటి నాళ్లలోనే కోదాడ హైవే, శ్రీశైలం హైవే, తిరుపతి హైవేలలో వెంచర్స్ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను సక్సెస్ చేసి వెనుదిరిగి చూసుకోకుండా ఇటు కస్టమర్ల, మార్కెటింగ్ మిత్రుల సహకారంతో ముందుకు సాగుతుందన్నారు.

ప్రస్తుతం గ్లోబల్ ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్లు బండారి రమేష్, బుశెట్టి మహేష్,వంశీల ఆధ్వర్యంలో మా సంస్థ కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకుంటూ వరుస వెంచర్లతో కల్వకుర్తి రియల్ ఎస్టేట్ రంగంలో జైత్రయాత్ర మొదలుపెట్టిందని గుర్తు చేశారు. ప్రస్తుత పోటీ రియల్ ఎస్టేట్ రంగంలో ఎదురయ్యే ఛాలెంజెస్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటూ వరుస ప్రాజెక్టులతో కల్వకుర్తి రియల్ ఎస్టేట్ రంగంలో గ్లోబల్ ఇన్ఫ్రా పేరు మార్మోగుతుందన్నారు.మా సంస్థలో బోర్డు స్థాయి నుంచి టీమ్ లీడర్లు, మార్కెటింగ్ ఏజెంట్ల వరకు పక్కాగా ఓ వ్యవస్థను క్రియేట్ చేసి వరుస వెంచర్లతో కస్టమర్ల నమ్మకాన్ని చూరగొంటూనే మరో పక్క బోర్డు మెంబర్ల నుంచి క్రమశిక్షణ, సమర్థత కలిగిన ఆఫీసు స్టాఫ్, చురుకైన మార్కెటింగ్ సిబ్బంది వరకు అందరిని కుటుంబసభ్యుల్లాగా చూసుకుంటూ రియల్ ఎస్టేట్ రంగంలో సరికొత్త ఒరవడిని సృష్టిస్తూ సక్సెస్‌ఫుల్ గా మా సంస్థ వార్షికోత్సవ వేడుకలను కస్టమర్లు, డైరెక్టర్లు, టీమ్ లీడర్ల, మార్కెటింగ్ ఏజెంట్ల సహాయం,సంస్థ ఉద్యోగులు,సిబ్బందితో కలిసి ఘనంగా జరుపుకున్నాం. అనంతరం గ్లోబల్ ఇన్ఫ్రా సంస్థ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించాడం జరిగిందని అన్నారు. ఈ వేడుకలలో కస్టమర్లు, మార్కెటింగ్ ఏజెంట్లు తదితరులు పాలొన్నారు.



# సామాజిక సేవలతో సంతృప్తి

**కల్వకుర్తి, జనవరి 11 (ప్రజా జ్యోతి) :**
సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ఎంతో సంతృప్తి లభిస్తుందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 108 గవర్నర్ కల్మిచర్ల రమేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ సంజీవ్ యాదవ్ లు అన్నారు. ఆదివారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి, వాసవి క్లబ్ కల్వకుర్తి సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు అన్న దానం చేశారు. వాసవి క్లబ్ గవర్నర్, లయన్స్ క్లబ్ కల్వకుర్తి చార్టర్ ప్రెసిడెంట్ కల్మిచర్ల రమేష్ కుమారుడు సాయి తేజస్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే రైతుల ఆకలి తీర్చాలని సంకల్పంతో పాటు సామాజిక సేవలో భాగంగా అన్నదానం చేపట్టినట్టు తెలిపారు. మార్కెట్ యార్డ్ వచ్చిన 400 మంది రైతులకు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు చిగుళ్ళపల్లి శ్రీధర్, బాదం హరీష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కల్వ హరికృష్ణ, చిదిరే శ్రీనివాస్, గుబ్బ కిషన్, దారముని గణేష్, గోవింద శ్రీనివాస్, అప్పాయిపల్లి శ్రీనివాస్, గుగ్గిళ్ళ శంకర్, పూరి రమేష్, బాదం రాఘవేందర్, పాలకూర్ల రవి గౌడ్, నీలా కోటేశ్వర్, పసుపుల రాఘవేందర్ తదితరులు ఉన్నారు.



# ఖాకీ మైదానంలోకి దిగింది.. ఉత్సాహం పరుగెత్తింది

## - జిల్లా పోలీసు మైదానంలో స్నేహపూర్వక క్రీడల శుభారంభం
## - క్రికెట్-వాలీబాల్ ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (ప్రజా జ్యోతి):
ఖాకీకి కేవలం చట్టమే కాద క్రీడాస్ఫూర్తి కూడా అస్త్రమేనని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి మరోసారి నిరూపించారు. ఆదివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం క్రీడా మైదానంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందికి ఉద్దేశించి నిర్వహించిన స్నేహపూర్వక క్రికెట్, వాలీబాల్ క్రీడలను జిల్లా ఎస్పీ ఘనంగా ప్రారంభించారు. ఈ క్రీడల్లో జిల్లా పోలీసు కార్యాలయం, ఆర్మడ్ రిజర్వ్ (ఏ ఆర్), సివిల్ పోలీస్, హెూం గార్డ్స్ జట్లు పాల్గొని హోరహెూరీగా తలపడ్డాయి. మ్యాచ్‌ల సందర్భంగా మైదానం మొత్తం జట్టు స్ఫూర్తి, చప్పట్లు, ఉత్సాహ నినాదాలతో మార్మోగింది. క్రీడల ప్రారంభానికి ముందు నిర్వహించిన క్రీడాకారుల పరిచయ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని, ఆటగాళ్లతో



స్నేహపూర్వకంగా క్రీడల్లో స్వయంగా పాల్గొని పోలీసు సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాటా డుతూ పోలీసు ఉద్యోగం శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పాటు క్రీడలు ఒత్తిడిని తగ్గించి, ఐక్యతను పెంచుతాయి. విధి నిర్వహణలో మరింత చురుకుదనానికి క్రీడలు ఎంతో దోహదపడతాయనీ క్రీడా కార్యక్రమం ద్వారా పోలీసు సిబ్బందిలో సానుకూల దృక్పథం, జట్టు స్ఫూర్తి, పరస్పర గౌరవం మరింత బలపడిందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, డిసిఆర్బీ డి ఎస్పీ బాలాజీ, వనపర్తి సీఐ కృష్ణయ్య, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాలోని ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

